


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

సోమవారం 01 సెప్టెంబర్ 2025

పేజీలు - 08







## మేము పెట్టిందే... తెనాలి..!



2లో

### స్మార్ట్ కిచెన్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

వార్త 2వపేజీలో..









మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్

## పులివెందుల పర్యటన



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పులివెందుల పర్యటించునట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. ఒకటవ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు పులివెందుల చేరుకుని భాకరాపురంలోని మిగతా 2వపేజీలో









## గణేశుని లడ్డూ వేలం రూ.93 వేలు

దక్కించుకున్న దేరంగుల విశ్వనాథ్, గంగోజమ్మ దంపతులు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీరామనగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన గణేశుడి లడ్డూ ప్రసాదం వేలం పాటలో ..మిగతా 6వపేజీలో

## వైభవంగా గణేష్ నిమజ్జనోత్సవం

**వినాయకుని విభిన్న రూపాల పూజతో - మహోత్సవ సందడి**

**వల్లూరులో 74 గణేష్ మండపాలు - భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజలు**

**పోలీసుల - పర్యవేక్షణలో శాంతియుతంగా గణేష్ నిమజ్జనోత్సవం**



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** విఘ్నేశ్వరుని అనుగ్రహంతో ఈసారి వల్లూరు మండలమంతా భక్తిశ్రద్ధలతో నిండి పోయింది, వినాయకుడు, విఘ్నహర్త, లంబోదరుడు, గజాననుడు, గణపతి, మహాకాయుడు, ఏకదంతుడు వంటి అనేక రూపాలతో మండపాలన్ని దివ్యంగా అలంకరించబడ్డాయి, మొత్తం 74 మండపాలు వల్లూరు మండలంలో ఏర్పాటు చేయబడి, ప్రతిచోటా ..మిగతా 2వపేజీలో

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పులివెందుల పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు. రెండవ తేదీ పులివెందుల నివాసం నుంచి బయలుదేరి ఉదయం 7.15 గంటలకు ఇడుపులపాయ చేరుకుంటారు. అక్కడ వైఎస్సార్ ఘాట్ వద్ద తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పిస్తారు. ఆ తర్వాత అక్కడి నుంచి బయలుదేరి లింగాల మండలం అంబకపల్లి చేరుకుని గంగమ్మ కుంట వద్ద జలహారతి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం పులివెందుల చేరుకుని క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు, రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు అనంతరం. మూడవ తేదీఉదయం 7 గంటలకు పులివెందుల నుంచి తిరుగు పయనమవుతారు.

# గంగ ఒడిలో గణపయ్య

### నిమజ్జన ఉత్సవాలతో సోబిల్లిన నగరం
### ఆకట్టుకున్న చెక్కభజనలు, యువకుల నృత్యాలు
### ఊరేగు స్వామికి వీడ్కోలు పలికిన భక్తజనం



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** వినాయక చవితి పండుగను ఎంతో భక్తితో శ్రద్ధలతో జరుపుకున్నారు. పార్వతి తనయ గణనాధుని ప్రతిమలను ఊరు వాడ ప్రత్యేక మండపాల్లో ప్రతిష్టించి ఐదు రోజులపాటు ఘనంగా ప్రత్యేక అలంకరణలు నిర్వహించి, అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహింపచేసి, స్వామివారికి నైవేద్యాలు సమర్పించి, భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. భక్తులు స్వామివారి మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాల తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు అలరింప చేశాయి. మండపాలు పలు రకాల విద్యుత్ అలంకరణల కాంతులతో విరాజిల్లింది. ఆదివారం ఉదయం నుండి స్వామివారి ప్రతిమల నిమజ్జన ఉత్సవం టపాసుల మోతులతో, డప్పు వాయిద్యాల మధ్య యువకుల నృత్యాలతో, గణపతి పప్పా హెూరియా పిల్లల నినాదాలతో రోడ్ల వెంబడి, బండి వెనక బండి అన్నట్లు ట్రాక్టర్లలో ప్రతిమలను నిమజ్జనానికి ఎంతో వైభవంగా తరలించారు. నిమజ్జన ఉత్సవంలో మహిళలు స్వామివారికి కాయ, కర్పూరాలు సమర్పించి ముక్కులు ముక్కుకున్నారు. దారి పొడవునా భక్తులకు స్వామి ప్రసాదంగా సనగ పులిహెూర అందించారు. దేవుని కడప చెరువు, సిద్దవటం పెన్నా నదిలో స్వామివారి ప్రతిమలను నిమజ్జనం గావించారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు పర్యవేక్షించి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

# ప్రజల చెంతకు వైద్య సేవలు

### ఇర్ఫాన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు వైద్య పరీక్షలు అందించడమే లక్ష్యంగా వెలవలి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇర్ఫాన్ భాష తెలిపారు ఆయన ఆధ్వర్యంలో ఆదివారంవెలవలి గ్రామం పాత సచివాలయంలో హెులిస్టిక్ వైద్య నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ వైద్య పరీక్షల నిమిత్తం ప్రొద్దుటూరు పట్టణానికి రాలేకపోతున్న ప్రజానీకానికి వారి గ్రామంలోనే వైద్య పరీక్షలు అందించాలని లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు ప్రముఖ వైద్యులచే వైద్య పరీక్షలతో పాటు సూచనలు సలహాలు ఇప్పించడం జరిగిందన్నారు వైద్య పరీక్షలతో పాటు అవసరమైన మందులను ఉచితంగా అందజేశామన్నారు ఈ వైద్య శిబిరంలో గుండె వ్యాధి నిపుణులు రాజశేఖర్ వర్మ, బిఎన్ఎల్ రెడ్డి జనరల్ మెడిసిన్ వైద్యులు నాగ శేఖర్ రెడ్డి ఆర్థో వైద్య నిపుణులు హరీష్ బాబు తదితరులు ఈ వైద్య శిబిరంలో పాల్గొని ఆ గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు పెద్ద ఎత్తున ఆ గ్రామ ప్రజలు ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు.

# వైభవంగా గణేష్ నిమజ్జనోత్సవం

(మొదటి పేజీ తరువాయి)





భక్తులు గణపయ్య సేవలో నిమగ్నమయ్యారు, పూజలు, భజనలు, హారతులు, సాంస్కృతిక కార్యక్రమాలతో గణేశ నవరాత్రులు అంగరంగ వైభవంగా కొనసాగాయి, ప్రతిచోట ప్రసాదం అన్నదానాలు నిర్వహించారు, ఉత్సవాల సందర్భంగా భక్తుల ఉత్సాహాన్ని నిలబెట్టేలా వల్లూరు ఎస్సై పెద్ద ఓబన్న చాకచక్యంగా భద్రతా ఏర్పాట్లు చేశారు, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై ప్రతి మండపాన్ని స్వయంగా పర్యవేక్షిస్తూ, మండలంలోని ప్రతి గ్రామానికి తన సిబ్బందిని నియమించారు, భక్తులు చట్టపరమైన ఆదేశాలను పాటించేలా సూచనలు చేస్తూ, రాత్రి పగలు పోలీసు బందోబస్తుతో భద్రతను కాపాడారు, ఎక్కడా చిన్న గండం జరగకుండా చూసి, ప్రజల మద్దతుతో శాంతియుతంగా ఉత్సవాలు ముగియేలా చేశారు, మండలంలోని ప్రతి మండపం వద్ద పోలీస్ బృందాలు చురుగ్గా పనిచేశాయి, చివరి రోజు నిమజ్జనోత్సవం విశేషంగా ఆకట్టు కుంది, ఊరేగింపులో వాయిద్యాల విన్యాసం, రంగుల హారతులు, గణేశ భక్తి పాటలు, లడ్డూ వేలం అన్నీ కలసి వల్లూరు మండలాన్ని పండుగ ప్రాంగణంగా మార్చేశాయి, చిన్న పెద్ద వృద్ధులు తేడా లేకుండా భక్తులు పోటీపడి లడ్డూ గెలుచుకునేందుకు ఆసక్తిగా ప్రతి మండపం దగ్గర పాల్గొన్నారు, ఆదినిమయపల్లి ఆనకట్ట, కేసీ కెనాల్ దగ్గర నిమజ్జనంలో ఎటువంటి పొరపాట్లు జరగకూడదని ముందుగా పరిశీలించిన ఎస్సై పెద్ద ఓబన్న లైటింగ్ ఏర్పాటు సూచికలతో తన సిబ్బందితో కలిసి నిమజ్జనాలు జరిపించారు, వినాయకుని విశ్వరూప దర్శనంతో పాటు, పోలీస్ విభాగం కట్టుదిట్టమైన విధానాలతో వల్లూరు మండలంలో గణేశుని ఆశీస్సులతో ప్రజలు శాంతి సౌభాగ్యాలతో ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.

# మేము పెట్టిందే తినాలి..!

**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో భోజన వ్యవస్థపై తీవ్ర విమర్శలు.**
**రోగులకు అందిస్తున్న ఆహారంలో లోపించిన నాణ్యత**
**రోగులకు తగినంత పెట్టడం లేదని ఆవేదన**
**డైట్ నిర్వహణ పై అధికారుల అలసత్వం**
**అధికారులకు వాటాలు అందుతున్నాయా?**
**డైట్ నిర్వాహకుల మాటల్లో ఆంతర్యం ఏమిటి?**



**కడప రిమ్స్, మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో (రిమ్స్ )చికిత్స పొందుతున్న రోగులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న విషయం తెలిసిందే.అయితే ఆ భోజన వ్యవస్థపై రోగుల నుంచి తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఇడ్లీ తినలేం,సాంబార్ వర్ణనాతీతం**

ఉదయం,మధ్యాహ్నం, సాయంత్రం మూడు పూటలా భోజనం కాంట్రాక్టర్ ద్వారా రోగులకు సరఫరా అవుతుంది కానీ రోగులకు అందించబడే ఆహారంలో నాణ్యత పూర్తిగా లేకపోవడంపై రోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉదయం ఇచ్చే ఇడ్లీలు తినడానికి సరిగా లేకుండాగా నీళ్ల సాంబార్ గురించి రోగులే కాదు,సేవకులు కూడా చెప్పేందుకు భయపడతున్నారు.

**రోగులకు భోజనం ఆలస్యంగా,నాణ్యత లేకుండా'**

మధ్యాహ్నం రోగులకు ఇస్తున్న భోజనం 12 గంటలకు ఇవ్వాల్సి ఉండగా,2 గంటల తర్వాత మాత్రమే అందుతోంది. అందులో తాలింపు లేదని, ఉడకని గుడ్డు,పాడైన అరటి పండు ఇస్తున్నారని రోగులు చెబుతున్నారు.అసలే అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు సమయానికి ఇవ్వకుండా ఉండటమే కాక నాణ్యత లేని ఆహారం ఇవ్వడంతో కొత్త సమస్యలు ఎక్కడ వస్తాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రోగులపై నిర్వాహకుడి చిందులు**

"మేము పెట్టింది తినండి, లేదంటే వదిలేయండి" అనే రీతిలో వడ్డించే వారి వాదనలు ఉండటం ఇప్పుడు రిమ్స్ లో సాధారణంగా మారింది.ఇది ఓ సాధారణ రోగి శారీరక,మానసిక ఆరోగ్యాన్ని ఎలా దెబ్బతీస్తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.అన్నం పెట్టె ఉద్యోగి గుట్కా నములుతూ అన్నం పెడుతున్నారని అన్నం పెట్టె సమయంలో ఎంగిలి అన్నంలో పడుతుందని ఎన్ని సార్లు చెప్పినా మాస్క్ ధరించడని పైగా పేషంట్ ను బెదిరిస్తాడని చెబుతున్నారు.

**అధికారులకూ వాటా ఇస్తాం..!**

ఒక విలేకరి ఈ అంశాన్ని ప్రశ్నించగా,"ఎవరికైనా చెప్పండి, వాళ్లకూ వాటా ఇస్తాం" అనే వ్యాఖ్యలు విని స్థానికులు షాక్ కు గురవుతున్నారు.ఇది కేవలం అవినీతి పరిమితి కాదు,నైతిక పతనానికి నిదర్శనంగా మారింది.

**20 ఏళ్లుగా ఒకే కాంట్రాక్టర్?**

రిమ్స్ డైట్ కాంట్రాక్టర్గా ఒకే వ్యక్తి దాదాపు 20 సంవత్సరాలగా ఉన్నారంటే ఆశ్చర్యంగా ఉండేది, ఎన్ని ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన గత రెండు దశాబ్దాలుగా ఒకే కాంట్రాక్టర్‌కు టెండర్ ఇవ్వడం,మధ్యలో ఎన్నో పిర్యాదులు వచ్చినా అతనికి మళ్ళీ అవకాశమే రావడం. ఇందులో అధికారులు భాగస్వాములా?అనే అనుమానాలు రోగుల నుంచే కాకుండా వినిపిస్తున్నాయి.

**ఉన్నత అధికారులు స్పందిస్తారా..?**

ఇప్పుడు ఈ విషయంలో జిల్లా కలెక్టర్,హెల్త్ డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.ఈ ఆరోపణలు కేవలం విమర్శలు కాదు ఎ ప్రజల ఆరోగ్యాన్ని,న్యాయాన్ని ప్రతిబింబించే అంశాలు.

# వేలంలో అత్యధిక ధర పలికిన కొండపేట గణేష్ లడ్డు

### రూ. 1,02,000 వేలకు లడ్డును కైవసం చేసుకున్న గడేకుల నివేదిత



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** చెన్నూరు మండలంలోని కొండపేటలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా స్వామివారి మహా ప్రసాదం లడ్డు వేలం పాట వినాయక కమిటీ,భక్తులు ఆదివారం నిర్వ హించారు.ఈ సందర్భంగా లడ్డు వేలం పాటలో గ్రామస్థులు,యువతతో పాటు ఎంతో మంది ఉత్సాహం గా పాటలో పాల్గొన్నారు. వినాయకుని విగ్రహం దగ్గర నిర్వహించిన వేలం పాటలో లడ్డు ధర రూ.1,02,000లు పలికింది. కొండపేటలో ఏర్పాటు చేసిన వినాయకుని మహా ప్రసాదం లడ్డూ రూ.1,02,000లకు గ్రామానికి చెందిన గడేకుల వెంకట సుబ్బయ్య కుమార్తె నివేదిత (అమ్ములు) దక్కించుకున్నారు.మండల వ్యాప్తంగా వేలంలో లడ్డు ఇంత ఎక్కువ ధర పలకడం ఇదే ప్రథమం.ఈ వేలం పాటలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు,యువకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఆత్మీయ సమావేశం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని డిగ్రీ కళాశాలలో కళాశాల అభివృద్ధి కమిటీ నెంబర్లు, పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు, విలేకరుల ఆత్మీయ సమావేశం ఆదివారం ప్రిన్సిపాల్ డేవిడ్ షామ్యూల్ రాజు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలో 1981 వ సంవత్సరంలో డిగ్రీ కళాశాల స్థాపించారని, 2009లో రంగసముద్రం పంచాయతీలోని బద్వేల్ రోడ్డులోకి మార్చారన్నారు. డిగ్రీ కళాశాల స్థాపించినప్పటి నుండి ప్రస్తుతం ఇప్పటివరకు కళాశాల యొక్క స్థితిగతులను కూలంకుషంగా ప్రిన్సిపాల్ వివరించారు. కళాశాలలో మంచి నైపుణ్యం గల అధ్యాపకులు ఉన్నారన్నారు. వక్తలు దాదా పీర్ రామకృష్ణారెడ్డి తదితరులు మాట్లాడుతూ డిగ్రీ కళాశాలకు నాక్ బి గ్రేడ్ రావడం జరిగిందని, అందుకు కృషిచేసిన ప్రిన్సిపల్‌కు ధన్యవాదాలు తెలిపారు. గ్రూప్స్ కొరకు ఎవరైనా తనను సంప్రదిస్తే ఉచితంగా కోచింగ్ ఇస్తానని ఆయన తెలిపారు. అనంతరం కళాశాలలో చదివి డీఎస్సీలో ఉపాధ్యాయునిగా మరియు కానిస్టేబుల్ గా ఎన్నికైన వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ కళాశాల అభివృద్ధి నెంబర్ మంజునాథ సుధాకర్ కళాశాల పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు రామారావు ఉపాధ్యాయుడు రామకృష్ణారెడ్డి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి అధ్యాపకురాలు సులోచన మరియు అధ్యాపకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.హెచ్.కె. యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఎం.హెచ్.కె.యూత్ ఆధ్వర్యంలో స్థానిక ఎర్రముక్కపల్లి లో నిర్వహిస్తున్న వినాయక చవితి 12వ వార్షికోత్సవము సందర్భంగా గసక భాస్కర్ నాయుడు కుటుంబ సభ్యులచే అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు , బిజెపి నాయకులు మాచినూరు హరికృష్ణ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్సవాల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో బీజేవైఎం ఎస్సీ నాయకులు చాగలమర్రి ఓబులేసు, సాయి, ఈశ్వర్, బాలు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 1 లక్షకు వినాయక లడ్డు దక్కించుకున్న మల్లికార్జున



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని చిన్నచౌక్, జడలమారెమ్మ వీధి వరసిద్ధి వినాయక స్వామి లడ్డు వేలం పాట ఈ సంవత్సరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎప్పుడూ లేని విధంగా ఈసారి లడ్డు రూ. 1,00,000 భారీ మొత్తానికి వేలం పాటలో అమ్ముడుపోయింది. ఈ లడ్డును కుప్పాల మల్లికార్జున (మల్లి) దక్కించుకున్నారు. ఈ ఉత్సవంలో మల్లికార్జున కుటుంబ సభ్యులు వరలక్ష్మి, చరణ్య, సుశాంత్ కుమార్ (నాని) భక్తాదులు పాల్గొన్నారు. లడ్డు దక్కించుకున్న అనంతరం, సంప్రదాయ మేళతాళాలతో, ఊరేగింపుగా లడ్డును తమ నివాసానికి తరలించారు. ఈ ఊరేగింపు వీధుల్లో అందరినీ ఆకట్టుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవుడి పై తమ భక్తిని చాటారు.

# భావి తరాల ప్రయోజనం కోసం ప్రొద్దుటూరు జిల్లా సాదిద్దాం

### ప్రొద్దుటూరు జిల్లా సాధన సమితి జేఏసీ సభ్యులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** భావి తరాల ప్రయోజనం కోసం ప్రొద్దుటూరు జిల్లా సాధించాల్సిన అవసరం వుందని ప్రొద్దుటూరు జిల్లా సాధన సమితి జేఏసీ సభ్యులు స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక నాగదస్తగిరి రెడ్డి హాస్పిటల్ లో ఈ విషయమై జేఏసీ సభ్యులు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి కావాల్సిన అర్హతలు, పరిస్తితులు ప్రొద్దుటూరుకు వున్నాయని, కావున ప్రొద్దుటూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలని, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు నియోజకవర్గాలను కలిపి ప్రొద్దుటూరు జిల్లాగా ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా కోర్టు, జిల్లా రిజిస్టర్ కార్యాలయం వుందని, ఇండస్ట్రీయల్ ఎస్టేట్ కూడా వున్న తరుణంలో పారిశ్రామికాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. పరిపాలనకు సదుపాయాలు వున్నాయని కావాల్సింది రాజకీయ నిర్ణయం అన్నారు. ఈ విషయమై తొలుత జిల్లాల పునర్విభజన మంత్రి వర్గ ఉపసంఘానికి వినతి పత్రం, 3 నియోజకవర్గాలలో కరపత్రాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలు, విద్యార్థులతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. తమ జేఏసీ లక్ష్యం ప్రొద్దుటూరు జిల్లా సాధనే అని వివరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు డాక్టర్ నాగదస్తగిరి రెడ్డి, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, అడ్వకేట్ సి.వి. సురేష్, శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, కె.జె. రఘురామిరెడ్డి, ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, గజ్జల వెంకటేశ్వర రెడ్డి, భాస్కర్ రావు, వెంకట జనార్ధన్ రెడ్డి, శివనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా నుండి బద్వేల్ నియోజవర్గాన్ని వేరు చేస్తే ఉద్యమిస్తాం



**కలసపాడు, మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజన వర్గాన్ని కడప జిల్లా నుండి వేరు చేసి రాజంపేట జిల్లాలో కలపడం మంచిది కాదని కలసపాడు కాశినాయన పోరుమామిళ్ల మండలాల ముస్లిం మత పెద్దలు ముస్లిం నాయకులు కలసి మసీదు నందు సమావేశమై జిల్లా కేంద్రం కడపలోనే ఉండేటట్టు ఉంచాలని బద్వేల్ నియోజకవర్గంతో పాటు మైదుకూరు ఉదయగిరి గిద్దలూరు నియోజకవర్గాలలో కలిపి బ్రహ్మంగారి జిల్లాగా ఏర్పాటు చేయాలని ముస్లిం మత పెద్దలు నాలుగు మండలాల ముస్లిం పెద్దలు అల్లాను పాటించడమైనది ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ముస్లింలు మాజీ ఉపసర్పంచ్ ఎస్పీ షరీఫ్. ఎగువ తంబళ్లపల్లె మాజీ సర్పంచ్ మహాబు బాషా కలసపాడు సలీం జిలాని శామీర్ షాది మౌలానా ఖాదర్ బాషా మాజీ మస్తాన్వలి సత్తార్ ఎక్స్ ఆర్మీ హుస్సేన్. వీర లెక్చరరు మహబూవలి బస్సు ప్రెసిడెంట్ పర్వీన్ క్యాషియర్ స్టీల్ వలి నాలుగు మండలాల ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఉచిత హోమియో వైద్య శిబిరానికి విశేష స్పందన



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదురు సందులో ఉన్న పవన్ హోమియో హోమియో క్లినిక్ నందు ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 వరకు ఉచిత హోమియో వైద్య శిబిరం,ఎముకల లవణ సాంద్రత పరీక్షలు నిర్వహించారు.ప్రముఖ హోమియో వైద్యనిపుణులు డాక్టర్ వై. ప్రవీణ్ కుమార్ ఉచిత ఆస్టియో పోరోసిస్ శిబిరానికి విచ్చేసిన వారిని ఉచితంగా పరీక్షించారు.తగు వైద్య సలహాలు, సూచనలు అందించారు రూ.1950లు విలువ చేసే బిఎండి వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.ఆస్టియోఫోరోసిస్ చెకప్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. నగరంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన 85 మంది శిబిరంలో పాల్గొన్నారు.

# కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోండి

### డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

**సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ...**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్ సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం...**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# లంకమల అటవీ ప్రాంతంలో ప్రకృతి సోయగాలు

### జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కడప జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ కడప ఫారెస్ట్ నేటివ్ రెస్టొరేషన్ ప్రాజెక్ట్ లో భాగంగా లంకమల అటవీ ప్రాంతంలో ప్రత్యేక ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. కడప, బద్వేల్, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు వంటి వివిధ ప్రాంతాల నుండి 200 మందికి పైగా ఆసక్తిగా పాల్గొన్నారు. పాల్గొనేవారికి అవసరమైన అల్పాహారం, త్రాగునీరు, రవాణా వంటి అన్ని సౌకర్యాలను అటవీ శాఖ ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో మహిళలు, యువత, చిన్నారులు, సోషల్ మీడియా గ్రూపులు ఉత్సాహంగా పాల్గొనడంతో ట్రెక్కింగ్ ఒక రంగులరంగులమైన, గుర్తుండిపోయే అనుభవంగా మారింది. ఈ ట్రెక్కింగ్ ద్వారా అడవుల విలువలు, పర్యావరణ ప్రాముఖ్యత, సహజసౌందర్యం పాల్గొన్న వారికి మరింత దగ్గరగా పరిచయమయ్యాయి. పాల్గొన్న వారు ఈ ప్రత్యేక అవకాశాన్ని కల్పించిన జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేసి, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని అభ్యర్థించారు. లంకమల అటవీ ప్రాంతంలోని సహజ సౌందర్యం అపూర్వమైందని, ఇది మన



సాంస్కృతిక వారసత్వంలో భాగమని అన్నారు. అడవులు అనేక వన్యప్రాణులకు ఆవాసం కావున వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ భంగం కలిగించరాదని ఆయన స్పష్టం చేశారు. ప్రకృతి పట్ల, వన్యప్రాణుల పట్ల మనమంతా సున్నితంగా ఉండి వాటికి హాని కలగకుండా జాగ్రత్త పడాలని పిలుపునిచ్చారు.

## ఐదవ రోజు ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనం



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పండగ సందర్భంగా గత ఐదు రోజుల నుండి పూజలు అందుకున్న గణనాథులు మండలంలో ఐదవ రోజు వినాయకుడి నిమజ్జనం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం పూజ చేసిన తర్వాత భక్తులు వినాయకుడిని నిమజ్జనం చేసేందుకు బయలుదేరారు. పల్లెలలో గణనాథుల శోభాయాత్రలో చెక్కభజన, కోలాటం, సందడి వాతావరణం నెలకొంది. కుందూ నదికి, కెసి కెనాల్ నందు భారీగా గణనాథులు తరలివెళ్లాయి. గణేశ్ విగ్రహాలను చూసేందుకు భారీగా భక్తులు తరలివెళ్లారు. నిమజ్జనంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా దువ్వూరు ఎస్ఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పరివేక్షణలో నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది.

## ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలో వినాయక చవితి పండుగ నిమజ్జనవేడుకలు కలసపాడులో శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం మండలంలో కొన్ని గ్రామాలలో ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐదరోజులపాటు గ్రామాలలో విగ్రహాన్ని ఏర్పాటుచేసి ప్రజలు పూజలునిర్వహించారు. పూజాకార్యక్రమాల అనంతరం గణపయ్యను సాంస్కృతిక కార్యక్రమాలతో కోలాట భజన ఊరేగింపుగా తీసుకువెళ్లి కలసపాడు సగిలేరులో మరియు గ్రామాలలో చెరువులలో కుంటలలో గ్రామాలలో ప్రజలు కలిసి నిమగ్నం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు యువత కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆదివారం ఉదయాన్నే త్వరగా వినాయక చవితి వేడుకలు ముగించిన మధ్యాహ్నం నుంచి కలసపాడు తెల్లపాడు దూలవారిపల్లె మహానందిపల్లె శంకవరం చెన్నుపల్లె రామాపురం సింగరాయపల్లె ఎగువ తంబళ్లపల్లె మరి కొన్ని గ్రామాలలో గణేష్ నిమజ్జనం వేడుకలకు వైభవంగా జరిగాయి దూలవారిపల్లెలో గణేష్ లడ్డూ వేలం పాట రెండు లక్షలకు పంచగల నడిపి రామయ్య మరియు కుమారులు నామాల రమణయ్య ఇరువురు కలిసి పాడారు కలసపాడు ఎస్ఐ ఎల్.తిమోతి పటిష్ట బందోబస్తు కార్యక్రమాన్ని చేపట్టారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా గణేష్ నిమజ్జనంపూర్తి అయ్యేవరకు కలసపాడు ఎస్ఐ తిమోతి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## లింగాల మండలంలో ఐదవ రోజున వినాయక నిమజ్జనం



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలం లోని ఆదివారం వినాయక చవితి సందర్భంగా వినాయక స్వామి లడ్డు ప్రసాదం పెద్ద కుడాల గ్రామంలో లడ్డు వేలం పాట 95 వేల రూపాయలకు పెద్దమల్లు చిన్న రెడ్డి దక్కించుకున్నారు. రామన్నతులపల్లి గ్రామంలో మేకల శ్రీనివాసులు యాదవ్, నాగరాజు యాదవ్, పిన్నెరి రామాంజి యాదవ్, రూ. 40 వేలకు లడ్డు ప్రసాదం దక్కించుకున్నారు. ఈ లడ్డు ప్రసాదం పాడిన వారిని ఘనంగా సన్మానించి స్వామి వారి లడ్డు ప్రసాదం వారికి కమిటీ సభ్యులు అందజేశారు. అనంతరం స్వామివారి నిమర్జనంలో భాగంగా పెద్ద ఎత్తున ఆ గ్రామ భక్తులు మహిళలు పెద్దలు పిల్లలు యూత్ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో ఎంతో సందడి చేసుకుంటూ ఆడుతూ పాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# అటహాసంగా గణనాథుల నిమజ్జనోత్సవం

## కుందూనదిలో భారీగా నిమజ్జనాలు

**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** గత నాలుగు రోజులుగా అత్యంత భక్తి ప్రవర్తలతో పూజలు అందుకున్న గణనాథుని ఆదివారం వేడుకగా నిమజ్జనోత్సవానికి తరలించారు పుణ్యక్షేత్రమైన వెల్లాల టంగుటూరు వెలవలి గ్రామాల సమీపంలోని కుందూ నదిపై నిర్మించిన వంతెనల పై నుండివినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు నిమజ్జనోత్సవం లో మేళ తాళాలు డప్పుల మోత పెద్ద ఎత్తున బాణాసంచా పేలుచుతూ యువకుల కేరింతలు నృత్యాలు కోలాహాలంగా గణనాథుని నిమజ్జోత్సవాని నిర్వహించారు వివిధ ప్రాంతాలు గ్రామాల నుండినిమజ్జనం కోసం విగ్రహాలను కుందూ నదికి భారీగా తరలించారు అక్కడ నిమజ్జనోత్సవం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాజుపాళెం ఎస్ఐ వెంకటరమణ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు, గ్రామ రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ నిమజ్జన ప్రదేశంలో ఏర్పాటుచేసిన లైటింగ్ సదుపాయంతో రాత్రి వరకు నిమజ్జనాలు నిర్వహించారు రాత్రి కురుస్తున్న పెద్ద పాటి వర్షానికి సైతం నిమజ్జనాలు కొనసాగాయి గత రాత్రి పలు గ్రామాల్లో వినాయకుని మండపాల వద్ద స్వామివారికి సమర్పించిన లడ్డు స్వామివారి వెండి విగ్రహం నగదుతో కూర్చిన మాలలు వెండి కాయిన్స్ కలశం చెంబులు తదితర వాటిని వేలంపాట నిర్వహించారు ఈ వేలం పాటలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారికి సంబంధించిన వస్తువులను వేలంపాట ద్వారా కైవసం చేసుకున్నారు సోమాపురం గ్రామం వినాయకుని మండపం వద్ద నిర్వహించిన వేలంపాటలో లడ్డు రూ66,500 వేలు దిద్దుకుంట చక్రవర్తి, నగదు మాల రూ17,500 వేలు షేక్ దావూద్ ,వెండి విగ్రహం 15,500 వేలు ఇరగంరెడ్డి గంగాధర్ రెడ్డి,స్వామి వారి వెండి నాణ్యం రూ7,500 వేలు వెంకటరమణ,కలశం చెంబు రూ6,500 వేలు మర్రిమేకల ప్రసాదు దక్కించుకున్నారు గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈ గ్రామానికి వచ్చిన బిసీ నేత చల్లా రాజగోపాల్ యాదవ్ వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు





# రెడ్డి నగర్‌లో వినాయక చవితి ఉత్సవాలు

## రూ.2 లక్షలకు లడ్డును దక్కించుకున్న బండి రామ్మోహన్ రెడ్డి

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని రెడ్డి నగర్‌లో ఉన్న వరసిద్ధి వినాయక మరియు కోదండ రామస్వామి దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం రెండు కొబ్బరి చిప్పల మధ్యలో భక్తులకు కనువిందు చేశాయి. ఐదవ రోజు అయిన ఆదివారం నాడు స్వామివారి విగ్రహం వద్ద పూజలు అందుకున్న ప్రతిష్టాత్మమైన లడ్డు ప్రసాదాన్ని బండి రామ మోహన్ రెడ్డి 2 లక్షల రూపాయలకు వేలంపాటలో చేజిక్కించుకున్నారు. అలాగే కమిటీ వారు ఏర్పాటు చేసిన చిన్నపిల్లలకు చిన్న లడ్డు ప్రసాదము మాచిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుమారుడు అవినాష్ రెడ్డి 16 వేల రూపాయలకు శ్రీ లక్ష్మి కుబేర నాణేలను బండి వర కుమారి 25 వేల రూపాయలకు చాక్లెట్ దండను కల్లూరి తిరుమలరెడ్డి కుమారుడు లిఖిత్ రెడ్డి 16 వేల రూపాయలు లక్ష్మీ గవ్వలను పెద్ది రెడ్డి లక్ష్మీదేవి 5500 రూపాయలకు గోమతి చక్ర గవ్వలను కాకర్ల పుష్పలత ఎంపీటీసీ 4000 రూపాయలకు స్వామివారి చేతిలో ఉన్న చెరుకు గడలను పసుపులేటి వినోద్ కుమారుడు పసుపులేటి నీరజ్ 3100 రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు వీరందరినీ బాజా భజంత్రీలతో సందడి చేస్తూ వారి ఇళ్ల వద్దకు కమిటీ సభ్యులందరూ ఊరేగింపుగా తీసుకున్నారు. కార్యక్రమంలో రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి ఆలయ అధ్యక్షులు చపాటి నారాయణరెడ్డి పాలకొలను రామసుబ్బారెడ్డి సిద్ధమూర్తి రాజారెడ్డి పెద్దిరెడ్డి విజయసింహారెడ్డి బయన నాగేందర్ రెడ్డి పాలకొలను రమణారెడ్డి ముత్తుమల నారాయణరెడ్డి పోకల సుబ్బారెడ్డి, బయన ఎల్లారెడ్డి, తులసి సురేష్, కట్టమూరి శిరీష్, కాకర్ల బాలుడు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణేష్ నిమజ్జనం వేడుకలు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామ పంచాయతీలో గణేష్ నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు మండలం దూలం వారి పల్లె గ్రామంలో ఆదివారం గణపతి నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలం పాటలో రెండు లక్షల పదకొండు వేల రూపాయలు (211000)కు పంజగల నడిపి రామయ్య మరియు కుమారులు, నామాల రమణయ్య మరియు వీరి కుమారులు,వీరు ఇరువురు కలిసి ఈ లడ్డూను దక్కించుకోవడం జరిగినది. మరియు రాజుపాలెం గ్రామంలో గణేష్ నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో గణేష్ లడ్డూ లాకశేఖర్ యాదవ్ 35 వేలకు కైవసం చేసుకున్నారు అనంతరం గణేష్ ఊరేగింపు జరిగింది బ్యాండ్ మేళాలతో పిల్లలు మహిళలు గ్రామ ప్రజలు రంగులు వేసుకుంటూ దూలం వారి పల్లె మరియు రాజుపాలెంపురవీధుల గుండా ఊరేగింపు కొనసాగింది మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కోలాట భజన చూసేందుకు చుట్టుపక్క గ్రామ ప్రజలు తండోప తండాలుగా వచ్చారు అనంతరం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు ఎటువంటి సంఘటన జరగకుండా కలసపాడు ఎస్ఐ ఎల్ తిమోతి గట్టి బందోబస్తు నిర్వహించారు.

## శ్రీరాములపేటలో అలరించిన ముగ్గుల పోటీలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక 10 వ వార్డు శ్రీరాములపేట వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఆదివారం వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, స్థానిక టిడిపి నాయకుడు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు అలరించాయి. వినాయక చవితి సందర్భంగా శ్రీరాముల పేట యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో 70 మంది మహిళలు పాల్గొనగా మొదటి బహుమతి పి.పార్వతి, రెండవ బహుమతి ఎస్.సునీత, మూడో బహుమతి భాగ్యలక్ష్మి, అలాగే నాలుగో బహుమతి ప్రియాంక గెలుపొందారు. కాగా గెలుపొందిన విజేతలకు మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లేశ్వరి, పదవ వార్డు టిడిపి ఇన్చార్జి నల్లబోతుల పావని, మరియు దుగిరెడ్డి మాధవి న్యాయ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి బహుమతులు ప్రధానం చేశారు.

# ఆ పార్టీలకు నైతిక హక్కు లేదు

**- మోదీ, బాబు, జగన్ సీమ ద్రోహులు**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** బిజెపి, టిడిపి, వైకాపా లకు రాయలసీమ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ రాష్ట్ర నేత డా తులసిరెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. మోదీ, బాబు, జగన్ రాయలసీమ అసలు ద్రోహులని, వీరి పాలనలో సీమకు నవ మోసాలు జరిగాయన్నారు. అలాగే సీమ పట్ల మొసలి కన్నీరు కార్చడం సిఎం చంద్రబాబు మానుకోవాలని తులసిరెడ్డి హితవు పలికారు. సీమకు కావాల్సింది మాటలు కాదని, చేతల్లో చూపించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమలో రాజధాని లేదా హైకోర్టు ఏర్పాటు కావాలని, వీటిలో ఏది కూడా ఏర్పాటు కాలేదన్నారు. ప్రత్యేకహోదా రాష్ట్రానికి, ప్రత్యేకించి సీమకు వరప్రసాదని, సంజీవిని లాంటిదన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉండింటే ఎప్పుడో వీటి అమలై ఉండేదన్నారు. 13వ షెడ్యూల్ ప్రకారం కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కావాలని, 11 ఏళ్లు దాటిన అతిగతి లేదన్నారు. కృష్ణానది బోర్డు, సాగునీటి ప్రాజెక్టులను పూర్తి నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోతే అతిగతి లేదని, ఆ ప్రాజెక్ట్ కింద సర్వస్వం కోల్పోయిన గ్రామాల ప్రజలకు పున రావాసం ఇంతవరకు కల్పించలేదన్నారు.

# నీటి కొరతపై జడ్పీటీసీ చొరవ

**- మండల గ్రాంట్ కింద బోరు ఏర్పాటు**




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** పట్టణ శివారులోని పాలిటెక్నిక్ కళాశాలలో నీటి కొరతపై స్థానిక జడ్పీటీసీ సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి చొరవ చూపారు. అక్కడ చదువుతున్న విద్యార్థులకు నీటి కొరత ఉందని కళాశాల సిబ్బంది జడ్పీటీసీ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన మండల గ్రాంట్ కింద బోరును వేయించి, సమస్య పరిష్కారానికి కృషి చేశారు. కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేసి, జడ్పీటీసీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీరాములు మృతి పార్టీకి తీరని లోటు

**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ లో కార్యకర్త నుండి రెండు పర్యాయాలు మున్సిపల్ కౌన్సిలర్ గా పనిచేసిన తిరుమల శెట్టి శ్రీరాములు మృతి, పార్టీకి తీరని లోటని, ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

# బిజెపి నేత శశి భూషణ్ రెడ్డికి ఘన సన్మానం



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డికి ఘన సన్మానం లభించింది. రాష్ట్రస్థాయిలో ఆయన సేవలను వినియోగించుకునేందుకు అధిష్టానం ఆయనకు అధికార ప్రతినిధి పదవి అప్పగించింది. ఈ నేపథ్యంలో సింహాద్రిపురం మండలం అగ్రహారం గ్రామంలో ఆదివారం బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, మండల అధ్యక్షుడు నవీన్, నాయకులు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, ఉపేంద్ర, అనిల్, వాజ్ పేయి,అజయ్, వలి, శివకుమార్‌లు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు పర్యాయాలు జిల్లా అధ్యక్షుడిగా, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసిన అనుభవం శశిభూషణ్ రెడ్డికి ఉందన్నారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్ర స్థాయిలో బిజెపి తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కిడ్నీ వ్యాధిగ్రస్తురాలికి మానవతా స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహాయం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** మానవత నెలవారి సమావేశము 31-8-2025 ఆదివారం ఉదయము ఎనిమిదిన్నర గంటలకు గీతా మందిరము నందు మానవత ప్రెసిడెంట్ శ్రీ జి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది.ఈ ముఖ్య అతిథులుగా టి.పుల్లారెడ్డి ,హార్టికల్చర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు మరియు ఆర్ నాగరాజు హాజరైనారు. మానవత చైర్మన్ డివి కొండారెడ్డి ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి సంస్థ యొక్క ఉద్దేశములను సంస్థ చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. సభ్యత్వ నమోదుకు సెప్టెంబరు 15వ తేదీ గడువుగా ప్రకటించి 600 ల సభ్యత్వం లను పూర్తి చేయుటకు అందరూ సహకరించవలసినదిగా కోరడమైనది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ సమాజములో మానవతా విలువలను పెంపొందింప చేయవలసినది గా మరియు పర్యావరణ పరిరక్షణ ,రక్తదాన శిబిరములను ఏర్పాటు చేయవలసినదిగా సూచించారు. మహేశ్వరరెడ్డి మరియు కృష్ణారెడ్డి మానవత సంస్థ యువతకు ప్రాధాన్యం ఇచ్చి వారి సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేయవలసినదిగా సూచించడం జరిగింది.ఈ సమావేశంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఎస్ నజ్మీయ ఎనిమిదవ తరగతి విద్యార్థినికి చికిత్స ఖర్చులకు గాను మానవత సంస్థ మరియు మానవతామూర్తులు కలిసి 17వేల



రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ముఖ్య అతిథులను శాలువా మెమెంటులతో మానవతా సంస్థ సత్క రించింది.సమావేశానికి హాజరైన సభ్యులకు కీర్తిశేషులు వెన్నపూస శ్రీనివాసరెడ్డి రిటైర్డ్ ఎంఈఓ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అల్పాహారమును ఏర్పాటు చేశారు. సమావేశము జాతీయ గీతాలాపన తోముగిసినది. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎరుకల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**ఏ.ఐ.వై.హెచ్.పి.ఎస్. రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాసులు**



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎరుకలు, గిరిజనుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ ద్రాక్షం శ్రీనివాసులు అన్నారు. ఏ.ఐ.వై.హెచ్. పి.ఎస్.ఆధ్వర్యంలో నగరంలోని సాయిబాబానగర్ నందు ఆదివారం కుర్రు జెండా పండుగ ను ఘనంగా నిర్వహించారు. కార్యాక్రమంలో బాగంగా జెండా ఎగుర వేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరుకల, గిరిజనులకు సంఘం ఎల్లప్పుడూ అండ బాటులో ఉంటుందని చెప్పారు.ప్రతి ఒక్కరు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే మన సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.నాయకులు, సభ్యులు జెండా పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి కడప జిల్లా అధ్యక్షులు పెనుగొండ పుల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రామాంజనేయులు,నగర అధ్యక్షుడు ఎస్.ఎస్.వెంకట సుబ్బయ్య, జిల్లా కోశాధికారి టి.వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు పి. మధు కుమార్, శ్రీకాంత్, వెంకటరమణ,నాగముని, నారాయణ పాల్గొన్నారు. జిల్లాలోని ఎరుకల ప్రజల నివాస గ్రామాలలోను జెండా పండుగను నిర్వహించారు.

# అశేష జనవాహిని మధ్య గణనాథుని నిమజ్జనం



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద వెలిసి ఉన్న శ్రీ అభయ విఘ్నేశ్వర స్వామి గత ఐదు రోజులుగా పూజలు అందుకొని ఆదివారంబ్రహ్మం సాగర్ లో ఘనంగా నిమజ్జనం చేశారు. అశేష జనవాహిని మేళ తాళాల మధ్య డప్పు వాయిద్యాలు బాణాసంచా పేలుస్తూ ఊరేగింపుగా వెళుతూ పిల్లలు పెద్దలు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ ఆనందోత్సవంతో బ్రహ్మం సాగర్‌లో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ఎస్.ఐ. కుటుంబ సభ్యులు, వెంకటసుబ్బయ్య, గామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



# జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభ విజయవంతం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభ స్థానిక శివాలయం సర్కిల్ నందు గల జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ మహాసభను ఉద్దేశించి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుర్ర రామారావు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు శాస్త్రీయ విద్యా విధానంను ప్రవేశపెట్టాలని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ (హెచ్) సంపూర్ణంగా అమలు చేయాలని తెలిపారు. శాస్త్ర విద్య విధానం పై బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. విద్యార్థులకు సైన్స్ ప్రయోగశాలలు ఏర్పాటుచేసి వారికి శాస్త్రీయత అవగాహన ప్రభుత్వం కల్పించాలని వివరించారు. శాస్త్ర విజ్ఞానం ద్వారా విశ్వాసాలను చాందస భావాలను అరికట్టాలని, సత్యాన్వేషణకు దేశ స్వావల%శీ%భనకు, సమగ్రతకు ప్రపంచ శాంతికి సామాజిక అభివృద్ధికి సాంస్కృతిక వికాసానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మూఢనమ్మకాలను శాస్త్రీయ విద్య ద్వారా పోగొట్టాలని, ప్రజల్లో అవగాహన పెరగాలి. జెవివి లాంటి సంస్థల ద్వారా ఈ కృషి మరింత పెరగాలని తెలిపారు. జెవివి వ్యవస్థాపక నాయకులు డాక్టర్ డి.నరసింహారెడ్డి, డాక్టర్ రాజా వెంగళ్ రెడ్డి మాట్లాడుతూ జెవివి ద్వారా గత 37 సంవత్సరాల నుంచి ఆరోగ్యం అందరికీ దక్కాలని, అవగాహనా కార్యక్రమాలు చేస్తూ, ఆరోగ్యం ప్రజల హక్కు అనే నినాదంతో ప్రచారం చేస్తోందని అన్నారు. కార్యక్రమాన్ని




జాతీయ జెండాను రిటైర్డ్ ఎం.ఇ.ఒ. గడియారం వెంకటేశ్వర్లు, జెవివి జెండాను డాక్టర్ నరసింహారెడ్డి ఆవిష్కరించడంతో కార్యక్రమం ప్రారంభమయ్యింది. సమావేశానికి అధ్యక్షత జిల్లా అధ్యక్షుడు షమీర్ భాష వహించారు. జెవివి నాయకులు గంగిరెడ్డి, అబ్బాస్ వలి లకు మహాసభ నివాళి అర్పించింది. జిల్లా ప్రధాన కార్యదర్శి బాలబయన్న కార్యదర్శి నివేదికను, జిల్లా కోశాధికారి ఆర్థిక నివేదికలను ప్రవేశపెట్టగా మహాసభ ఆమోదించింది. మహిళాభివృద్ధిపై, మూఢనమ్మకాలపై, విద్య పై, అభివృద్ధి పై, పర్యావరణం పై తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు దేవదత్తం, సరస్వతి, జిల్లా నాయకులు సునీత, మురళీగుప్త, కామేశ్వరమ్మ, సుజన్ కుమార్, హేమంత్, వేంపల్లి రాజశేఖర్, పవన్ కుమార్, శివరాం, సునీత, అరుణ, దేవిడ్, ఆరవేటి చంద్రశేఖర్, రాజ్యలక్ష్మి, హైమవతి, నరేష్, రామసుబ్బమ్మ, నరసింహారెడ్డి, బాల సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివారు ప్రాంతాలపై నిర్లక్ష్యం.!

## అధ్వానంగా తిలక్ నగర్, వైయస్సార్ కాలనీ, శాంతినగర్

**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** నగర శివారు ప్రాంతాలైన తిలక్ నగర్, శాంతినగర్ వైయస్సార్ కాలనీ లపై పాలకులు, అధికారులు నిర్లక్ష్యపు చూపు చూస్తున్నారు. మౌలిక వసతులు మాట అటు ఉంచితే ఆ ప్రాంతాల్లో కనీస వసతులు కరువయ్యాయి. అన్ని రకాల పన్నులు ప్రభుత్వానికి చెల్లిస్తున్నప్పటికీ అభివృద్ధికి మాత్రం నోచుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మౌలిక వసతులపై ఫిర్యాదులు చేసిన ఫలితం మాత్రం లేదన్నారు. ప్రధాన రోడ్లు సి సి రోడ్లు ఏర్పాటు చేసి, వీధుల్లో ఎక్కడ రోడ్లు నిర్మించలేదని, వర్షాలు కురిస్తే, రోడ్లపై నల్లేరుపై నడక అన్న విధంగా బురద లో నడవాల్సి ఉంటుందని వాపోతున్నారు. నివాసాల్లోని వృధా నీరు తొలగేందుకు కాలువలు నిర్మించకపోవడంతో ఎక్కడంటే అక్కడ వృధా నీరు నిలిచి ఉండడంతో మురుగుదుర్గంధం వల్ల దోమల ఉత్పత్తి అధికమై చీకటి పడితే చాటలతో పోసినట్లు ఉండడంతో నిద్ర కరువై, పిల్లలు జ్వరాల బారిన పడి, ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందని పలువురు ఆవేదనలు వ్యక్తపరుస్తున్నారు. అన్ని పన్నులు చెల్లిస్తున్న వసతులు ఎందుకు కల్పించరని ప్రశ్నిస్తున్నారు. పాలకులు, అధికారులు తమ కాలనీలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు నుండి వినవస్తున్నాయి. ఇప్పటికైనా వసతులు కల్పించాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

### వీధి కుక్కల్లా పందులు

పందుల యజమానుల నుండి సంబంధిత అధికారులకు ముడుపులు అందుతున్నాయా అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. శివారు కాలనీలలో పందులు విచ్చలవిడిగా జన నివాసాల మధ్య వీధి కుక్కల్లా సంచరిస్తున్నాయి. ఎక్కడ మురుగు దుర్గంధం గుంట ఉంటే అక్కడ పదుల సంఖ్యలో పందుల ఆవాసంగా మారాయి. ఏకంగా వైయస్సార్ కాలనీ లోని పూర్తి కానీ నిర్మాణంలో ఉన్న ఇంటిలో పందులు ఈనుకొని ఉండడం ఉండడం గమనార్హం. పందుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అనా రోగ్యాలకు గురికావాల్సి వస్తుందని, పూర్తిగా నియంత్రింప చేయాలని స్పం దనలో కమిషనర్ కు, ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే మాధవి దృష్టికి తీసుకెళ్లిన ప్పటికీ నియంత్రణ చేపట్టింప లేదని మహిళలు తెలిపారు. వంట పాత్రలు శుభ్రపరిచేందుకు ఇంటి వద్ద ఉంచితే పందులు మూతులు పెడుతున్నాయని, ఆ పాత్రల్లో ఎలా భోజనం వండుకునేది అని పందులను చూపిస్తూ పందుల నియం త్రణపై అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తున్నారు.



# ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

### - మానవత ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనట్లు ఆ సంస్థ మండల శాఖ ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి అన్నారు. ఆదివారం శ్రీవెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి వైద్యులు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. గతంలో కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి తిరిగి సాధారణ చెక్ అప్ చేశారు. అనంతరం అవసరమైన మందులు, తగిన సలహా, సూచనలిచ్చారు. ఆ సంస్థ ఛైర్మన్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య బధ్రతపై మానవత ఎల్లవేళలా ముందుంటుందని, మానవ సేవే మాధవ సేవగా, ఉత్తమ సమాజ నిర్మాణమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ సమాజ సేవ పట్ల ఆశక్తిని పెంచుకోవాలని, సెప్టెంబర్ మాసంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షుడు డా.యోగశ్వరబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గణనాధుని నిమజ్జనాల్లో చిన్నారుల ఆనందం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో వాడవాడలా పెద్దలు చిన్నారుల ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగను ఆనందోత్సవాల మధ్య భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం వినాయక చవితిని పండుగను పురస్కరించుకొని పులివెందుల పార్నపల్లి రోడ్డు సాయిబాబా గుడి సమీపాన మరియు వాడవాడలా ఆయా మండపాల స్థాయిలలో గణనాధుని కొనుగోలు చేసి మొదటి రోజు నుండి గణనాధుని విశేష పూజలు నైవేద్యాలు మొదలుపెట్టి ప్రతిరోజు సాంస్కృతిక మరియు డీజే లాంటి కార్యక్రమాలతో పెద్దలు చిన్నారులు తారుతమ్యం లేకుండా గణనాధుడి వద్ద సంతోషంగా గడపడం ఇలాంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించగా ఐదవ రోజు ఆదివారం కొలువు తీరిన గణనాధుని గంగమ్మ వడిలోకి చేర్చేందుకు పిల్లలు పెద్దలు రంగోలి మధ్య డాన్సులు తదితర కార్యక్రమాలతో వినాయకుని నిమజ్జన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా గుడి ప్రాంతంలో ఉన్న చిన్నారులు పాల్గొన్నారు.

## గణేశుని లడ్డూ వేలం రూ.93 వేలు

### దక్కించుకున్న దేరంగుల విశ్వనాథ్, గంగోజమ్మ దంపతులు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీరామనగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన గణేశుడి లడ్డూ ప్రసాదం వేలం పాటలో రూ. 93 వేలు పలికింది. ఆదివారం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిమజ్జనానికి ముందు లడ్డూ, కలశం, స్వామి వారి బొడ్డులోని రూపాయి కోసం ప్రత్యేక వేలం పాట ఏర్పాటు చేశారు. లడ్డూ వేలం పాటలో ట్యాంక్ బజార్ కి చెందిన దేరంగుల విశ్వనాథ్, గంగోజమ్మ దంపతులు పాల్గొని లడ్డూ ప్రసాదాన్ని దక్కించు కున్నారు. అలాగే కలశం, రూపాయి వేలంలో పందిబోటి వెంకటేష్ రూ.40 వేలు, బత్తెన శివ రూ. 12.5 వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో బత్తెన రమణ, రవి, దేరంగుల బాబు, రామాంజీ, వల్లెపు రత్నాయ్య, రాజు, చంద్ర, గురుప్రసాద్, ట్యాంక్ బజార్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించాలి

### సి.ఐ. టి.నరసింహులు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** వినాయక నిమజ్జన సమయంలో పలు జాగ్రత్తలు పాటించాలని వేంపల్లె సిఐ టి.నరసింహులు సూచించారు. ఆదివారం పట్టణంలోనీ పలు ప్రాంతాల్లో గణేష్ నిమజ్జనం చేసేవారికి సలహాలు, సూచనలు చేశారు. ఆయా వినాయక ప్రతిమలను ఊరేగించే వాహనాల డ్రైవర్లు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. రాకపోకలు సాగించే ప్రజలకు, వాహన చోదకులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ పై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. నిమజ్జనానికి చిన్నారులను ఒంటరిగా పంపించకుండా కుటుంబ సభ్యులతో వెళ్లేందుకు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# దోమకాటుకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలి

## సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

పులివెందుల మేజర్‌న్యూస్ : వర్షాకాలం రాకతో నీరు నిల్వ ఉండే పరిస్థితులు ఎక్కువవుతాయి. ఇలాంటి నీటిలో దోమల లార్వా విస్తరించి మలేరియా, డెంగ్యూ, చికున్‌గునియా, ఫైలేరియా వంటి ప్రమాదకర వ్యాధులు వ్యాప్తి చెందుతాయి. ఈ వ్యాధుల వల్ల చిన్నపిల్లలు, గర్భిణులు, వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతారు. కాబట్టి ప్రతి ఒక్కరూ దోమల నివారణ చర్యల్లో భాగస్వామ్యం కావాలి. ప్రజలు పాటించవలసిన జాగ్రత్తలు ఇళ్లలో, ఆవరణలో ఎక్కడా నీరు నిల్వ ఉండనీయకూడదు. నీటి ట్యాంకులు, డ్రములు, బకెట్లు తప్పనిసరిగా మూతపెట్టాలి. పాడైన టైర్లు, కొబ్బరి బొండాలు, సీసాలు, ప్లాస్టిక్ కప్పులు, గుంతల్లో నీరు నిల్వ కాకుండా తొలగించాలి. ప్రతి వారం నిల్వ నీటిని పూర్తిగా ఖాళీ చేసి శుభ్రపరచాలి. నీటి గుంటల్లో కిరోసిన్ చల్లితే దోమల లార్వా పెరగదు. సాయంత్రం నుండి ఉదయం వరకు దోమలు ఎక్కువగా కుడుతాయి కాబట్టి దోమతెరలు, వాడాలి. పిల్లలు, వృద్ధులు పూర్తిగా శరీరం కప్పే దుస్తులు ధరించాలి.ఆరోగ్య సూచనలు జ్వరం, వాంతులు, కళ్ళు ఎర్రబడటం, శరీర నొప్పులు, తలనొప్పి వంటి లక్షణాలు కనపడితే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలి. డెంగ్యూ వంటి వ్యాధులలో స్వయంగా మందులు వాడకూడదు. వైద్యుల సూచనల మేరకే చికిత్స పొందాలి. ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వేలో ఆరోగ్య సిబ్బందికి సహకరించాలి. ప్రభుత్వ చర్యలు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆరోగ్య విభాగం తరచూ ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహిస్తోంది.ప్రతి శుక్రవారం ఆరోగ్య సిబ్బంది ఫ్రైడే-డ్రైడే కార్యక్రమము సందర్భంగా ప్రజలకు అవగాహనా కల్పిస్తారు.



## వందలాదిమందికి అన్నదాన కార్యక్రమం

### వినాయక చవితి పర్వదిన వేడుకలు



**ముద్దనూరు మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పర్వదిన వేడుకల్లో భాగంగా ఆదివారం మధ్యాహ్నం ముద్దనూరు పట్టణంలో వందలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఇక్కడి వినాయక స్వామి విగ్రహం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజలు అనంతరం వందలాది మందికి అన్నదానాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముద్దనూరు మండల ప్రముఖ నాయకులు వరదారెడ్డి, డాక్టర్ నవజ్యోతి రెడ్డి లతోపాటు పలువురు ప్రముఖులు, సామాన్య ప్రజలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# సీనియర్ అసిస్టెంట్ జనార్ధన్ బాబు సేవలు మరువలేనివి

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఆదర్శప్రాయుడు జనార్ధన్ బాబు అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల మండల పరిషత్ కార్యాలయంలో పదవి విరమణ చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ జనార్ధన బాబు సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వివాదారహితుడు, మితభాషి, నిరంతరం శ్రమించే యోధుడు జనార్దన్ బాబు అని ప్రశంసించారు. విధి నిర్వహణలో ఏనాడు కూడా అలసత్వం వహించకుండా తనకు చెప్పిన పని సకాలంలో పూర్తిచేసి అటు అధికారులతో ఇటు ప్రజలతో మన్ననలు పొందేవారు జనార్దన్ బాబు అని పేర్కొన్నారు. తనకు చిన్నప్పటి నుంచి జనార్ధన్ బాబు తెలుసునని ఆయన పదవీ విరమణ అనంతరం సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం జనార్దన్ బాబు దంపతులను ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, జెడ్పీటిసి మారెడ్డి లతాలు సన్మానించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయం తరఫున ఎంపీడీవో కృష్ణమూర్తి, ఎంపీపీ వరలక్ష్మి తదితరులు కూడా సన్మానించారు. అలాగే మండల పరిషత్ ఉద్యోగులు నూతనంగా ఎన్నికైన జడ్పీటిసి మారెడ్డి లతను కూడా సన్మానించారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు అంగడి నాగేంద్ర, పద్మనాభ రెడ్డి, ఆలూరు ముని బాబు, ఎన్జీవో సంఘ నేత చవ్వా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పలువురు సన్మానించారు. అలాగే వివిధ శాఖల అధికారులు, రిటైర్డ్ అధికారులు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో సింహాద్రిపురం ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి ,ఎంపీడీవో రాజశేఖర్ రెడ్డి, రిటైర్డ్ ఎంపీడీవో ముకుంద రెడ్డి, రిటైర్డ్ తహసిల్దార్ ప్రభాకర్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు గజ్జల చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు రంగనాయకులు రాయల్, సీనియర్ అసిస్టెంట్లు పాలెం శివ శంకర్ నాయుడు, ఐసిడిఎస్ అధికారి తోటమ్ శెట్టి సుధాకర్ పలువురు అధికారులు అనధికారులు పాల్గొన్నారు.



## టిడిపి నాయకుడు వీరభద్రారెడ్డిని పరామర్శించిన తూగుట్ల రాఘవరెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులపట్టణంలోని వైయస్ రాజారెడ్డి కాలనీలో నివాసముంటున్న టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి వీరభద్ర రెడ్డిని ఆదివారం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ,టిడిపి కడప పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షుడు తూగుట్ల రాఘవరెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వీరభద్రారెడ్డి ఇటీవల కంటి సమస్యతో కడప ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకొని. తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న తూగుట్ల రాఘవరెడ్డివీరభద్రారెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆయనతో మాట్లాడారు. ఆరోగ్యానికి జాగ్రత్త చుసుకోవాలని తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆకులప్రసాద్, తోట వెంకట బాలాజీ చంద్రహాస్ రెడ్డి, జాఫర్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయకుని లడ్డూ ప్రసాదం రూ. 1.20 వేలు

### నిమజ్జనానికి ముందు లడ్డూ, కలశం ప్రత్యేక వేలం పాట



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక పుల్లయ్యతోటలోని గణేష్ మండపం వద్ద లడ్డూ ప్రసాదం వేలం రూ. 1.20 వేలు జరిగింది. ఆదివారం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లడ్డూ, కలశం కోసం ప్రత్యేక వేలం ఏర్పాటు చేశారు. పుల్లయ్యతోటకు చెందిన శ్రీనివాసులు రెడ్డి, లడ్డూ ప్రసాదాన్ని రూ. 1.20 వేలుకు దక్కించుకున్నారు. అలాగే హుండీ, కలశం రూ.22 వేలకు ఆ ప్రాంతానికి చెందిన మురళి మోహన్ రెడ్డికి దక్కింది. ఈ కార్యక్రమంలో రాచినేని యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా సాగిన శ్రీ సాయిరాజేశ్వరి కాలనీలో గణేశ నిమజ్జనం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీ సాయిరాజేశ్వరి కాలనీలో శ్రీ సాయిరాజేశ్వరి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ మహా గణపతి యొక్క భారీ విగ్రహం ఏర్పాటుచేసి ప్రతి రోజూ ప్రాతఃకాల పూజలు, అర్చనలు, మంగళ హారతులు, నైవేద్యాలు, తీర్థ ప్రసాదాలతో పాటు సాయింత్ర వేళల్లో ప్రదోషకాల పూజలు, కాలనీలోని చిన్నారుల్లో సృజ నాత్మకత పెంచే ఆటల పోటీలు, మహిళల ఆటవిడుపుగా నృత్య ప్రదర్శనలు, మన సంస్కృతిని తెలియజేసే చెక్కభజనలు, సాంప్రదాయాలను ప్రతిబింబింపజేసే సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నప్రసాదాల వితరణలతో పాటు ఎంతో ప్రతిష్టాత్మకమైన శ్రీ స్వామి వారి చేతిలోని వెండిపళ్లెంతో కూడిన లడ్డు అత్యధికంగా ?4,20,999/- లకు వేలంపాట జరిగి ప్రొద్దుటూరు పట్టణంలో సరికొత్త చరిత్ర సృష్టించడం, ఇలా ఐదు రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో కూడిన విశేష పూజలందుకున్న శ్రీ స్వామి వారిని ఐదవ రోజైన నేడు కాలనీ వాసులచే ఉట్టి కొట్టు కార్యక్రమం కావించిన అనంతరం పురవీధుల గుండా మేళతాళాలతో, మంగళ వాయిద్యాలతో ఆబాలగోపాలం ఆనందోత్సాహాల మధ్య ఊరేగింపుగా తీసుకుని వెళ్ళి ఆయన కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ వుండాలని ప్రార్థిస్తూ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.

## భక్తజన సమూహంలో గణనాథుని నిమర్జన వేడుకలు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామం బస్టాండ్ సమీపంలో ఏర్పాటుచేసిన భారీ వినాయకుని భక్తజన సమూహం మధ్య మహిళల కోలాటాల మధ్య గణనాథుని నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వినాయక చవితి పండుగను పురస్కరించుకుని బుధవారం నుండి ఆదివారం వరకు ఆయా మండపాలలో కొలువుతీరిన గణనాధునికి విశేష పూజలు నిర్వహించి ఆదివారం అత్యంత శోభా యమానంగా అట్టహాసంగా భక్తజన సమూహం మధ్య ఆందోత్సవాలతో పిల్లలు పెద్దలు మహిళలు కలసి గణనాథుని నిమజ్జన కార్యక్రమాలలో జై గణేష జై జై గణేశా అంటూ నినాదాలతో గణనాథుని నిమజ్జనాలు పురవీధుల గుండా ఘనంగా నిర్వహించగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గణ నాధుని నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఒక గణనాధుని నిడివెల్ల గ్రామంలో వద్ద నిమజ్జనానికి తరలించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు, పెద్దలు చిన్నారులు పాల్గొన్నారు.

## వేలంపాటలో వెల్లటూరు లడ్డు రూ.81,000



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామంలో అభయాంజనేయ స్వామి గుడి వద్ద నెలకొల్పిన వినాయక విగ్రహ ఊరేగింపు డీజే పాటలతో యువకుల కేరింతల ఆనంద ఉత్సాహంలో నిమజ్జనానికి వినాయక విగ్రహం సాగటం విశేషం... ఇక లడ్డు వేలం పాటను గ్రామానికి చెందిన బి.అఖిల్ (కొలిమి) 81 వేల పాటతో దక్కించుకోవడం గమనార్హం.

## శేష వాసన వాహనంపై కొలువుతీరిన శ్రీ రంగనాథ స్వామి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలో వెలసిన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో నూలు పూజా ఉత్సవాలలో భాగంగా ఆదివారం స్వామివారు శేష వాహనంపై కొలుతీరి భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీదేవి భూదేవి సమేత అయిన శ్రీరంగనాథ స్వామి నాలుగవ రోజు శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చి కనువిందు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకరణ, అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఆలయ ఈవో కె .వెంకటరమణలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గణేశుని నిమజ్జనం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఈ నెల 27వ తేదీ బుధవారం వినాయక చవితి పండుగను ప్రొద్దుటూరులో అంగరంగ వైభవంగా నిర్వ హించి, వాడవాడలా గణేషుని ప్రతిమలు ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం 3వ రోజు నుంచి బొజ్జ గణపయ్యకు నిమజ్జనాలు ప్రారంభి ంచిన విషయం విదితమే. ఈ నేపథ్యం లో ఆదివారం 5వ రోజు కూడా ప్రొద్దుటూరు పట్టణ, మండల పరిధిలో నిమజ్జన పర్వం సాగింది. పట్టణ, మండల పరిధిలోని పలు విగ్రహ ములను గ్రామోత్సవం గా బాణసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాల నడుమ, రంగులు చల్లుకుంటూ ఆనందంగా నిమజ్జనం నిర్వహించారు. కాగా నిమజ్జనం సందర్భంగా కామనూరు బ్రిడ్జ్, అల్లాడుపల్లె కుందూ వద్ద పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు, సహాయక చర్యలు ఏర్పాటు చేశారు.

## మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వై.వి.యూ. స్కాలర్ సారిక



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ పరిశోధక విద్యార్థిని సారిక ఇటీవల జరిగిన డి ఎస్ సి పరీక్షల్లో ఆంగ్ల విభాగంలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ విభాగంలో ఓపెన్ కేటగిరీ లో డిస్ట్రిక్ట్ లో 77.83 మార్కులతో పంతొమ్మిదవ ర్యాంకు , పి.జి.టి ఇంగ్లీష్ లో నాల్గవ జోన్లో 16వ ర్యాంకు టీజీటి లో 4వ జోన్ పరిధిలో యాభై 7వ ర్యాంకు సాధించింది.కడప పట్టణానికి చెందిన యం జె కుంట కాలనీలో నివాసముంటున్న వినయ కుమార్, కుమారి దంపతుల ప్రథమ కుమార్తె సారిక.తన విద్యాభ్యాసం అంతా ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లోనే కొనసాగించారు. క్రమశిక్షణ పట్టుదల సాధించాలనే తపన ఉంటే ఎంతటి విజయాన్నైనా సాధించవచ్చని నిరూపించారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం గురువుల సహకారమే తన విజయానికి కారణం అన్నారు.ఈమె యోగి వేమన యూనివర్సిటీ లో ఇంగ్లీష్ డిపార్ట్మెంట్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఇక్కడే పీహెచ్డీ చేస్తూ కూడా తన ప్రిపరేషనీ కొనసాగించింది.ఈ సందర్భంగా తన విజయానికి సహకరించిన రీసెర్చ్ సూపర్వైజర్ డాక్టర్ ఆర్.వి జయంత్ కశ్యప్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య www.suryaa.com
KADAPA కడప జిల్లా
01 - 09 - 2025 సోమవారం

# మా సంకల్పానికి సహాయ సహకారాలు అందించిన వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు

### శంకర్ నేత్రాలయ వంటి అద్భుత సిబ్బంది మా వెంట ఉండడం దైవానుగ్రహం
### ప్రజలకు సమాచారం అందించిన పాత్రికేయ బృందానికి అభినందనలు
### ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వాహకుడు కంభం తిరుమలరెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగును నింపాలన్న మా సంకల్పానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన శంకర్ నేత్రాలయ సిబ్బంది, పాత్రికేయ బృందానికి మరియు రాజకీయాలను పక్కనపెట్టి మార్గదర్శకత్వం వహించిన ప్రజా ప్రతినిధులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వాహకుడు కంభం తిరుమలరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. పులివెందుల పట్టణంలో పది రోజులపాటు ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం కావడం పట్ల నిర్వాహకుడు కంభం తిరుమలరెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ వైద్య శిబిరం విజయవంతనికి కృషిచేసిన శంకర నేత్రాలయ సిబ్బంది డాక్టర్స్ శంకరి గణేశన్, ఆర్తి రాజ్‌కుమార్ ఇన్‌చార్జ్ భానుప్రకాశ్ రెడ్డి, కుటుంబ సభ్యులు రామాంజనేయ రెడ్డి, అన్నయ్య వెంకట రెడ్డి కి, మేనల్లుళ్లు తిరుమల రెడ్డి, గంగి రెడ్డి, విష్ణువర్ధన్ లకు, స్నేహితులు రవి, భాస్కర్, బాబు, మధు, రామకృష్ణ, మహేష్, విశ్వ, మీడియా మిత్రులు సాక్షి మారుతి, యూట్యూబ్ హరి, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, నరసరావుపేట నేచర్ నవీన్, సూర్య మురళి, స్థానిక ప్రింట్ మీడియా చైర్మన్ చంద్ర మరియు మీడియా బృందం, మార్గదర్శకత్వం అందించిన డాక్టర్ శాంత కుమార్, రాజకీయాలను పక్కన బెట్టి ప్రతి దశలోనూ నిస్వార్థ సహకారం అందించిన




వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మరియు ముఖ్యంగా ప్రత్యేక ప్రశంసలు అందించిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మరియు పి.ఎ రాఘవ రెడ్డి తదితరులకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ వీరందరూ అందించిన ఉత్సాహం ప్రోత్సాహంతో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రయత్నిస్తానని తెలియజేశారు.

# డిగ్రీ కళాశాల ప్రారంభానికి రేపు నారా లోకేష్ రాక

### వేగవంతంగా పనులు పర్యవేక్షణలో కలెక్టర్, ఎస్పీ



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం, చెర్లోపల్లి పంచాయతీ, విజయ దుర్గ కాలనీ సమీపంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభానికి సెప్టెంబర్ రెండవ తేదీ విచ్చేస్తున్న నారా లోకేష్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు గత వారం నుండి అప్పుడప్పుడు వచ్చి పర్యవేక్షిస్తుండటం గమనార్హం ఆదివారం నాడు అధి కారులు ఇద్దరూ కళాశాలను క్షుణ్ణంగా పర్యవేక్షించి జరగవలసిన పనులను స్థానిక రెవెన్యూ సిబ్బందికి, కళాశాల ప్రిన్సిపల్, స్థానిక సర్పంచ్ లకు దిశా నిర్దేశం చేశారు.

# వెల్లాలలో దాతకు సత్కారం

### సమకూర్తున్న సిజిఎఫ్ కాంట్రిబ్యూషన్



**రాజుపాళెం, మేజర్‌న్యూస్ :** అతి పురాతనవెల్లాల శ్రీ చెన్నకేశ వసంజీవ రాయస్వామి ఆలయ పునః నిర్మాణానికి దాతలు ముందుకు వస్తున్నారు సిజిఎఫ్ కాంట్రిబ్యూషన్‌కు విరాళాలను అందిస్తున్నారు ఆదివారం పెద్దముడియం మండలం జంగాలపల్లె గ్రామానికి చెందిన కొనుదల చంద్రశేఖర్ రెడ్డి రూ50,016 వేలు సిజిఎఫ్ కాంట్రిబ్యూషన్ కు విరాళం అందజేశారు ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి దాతను సత్కరించారు ఇప్పటికే శ్రీ సంజీవరాయ స్వామి ఆలయ పునఃనిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి

# గంగమ్మ ఒడికి గణనాథులు

### చిన్న కోనెట్లో మునిగి పెద్ద కోనేట్లో తేలవయ్య
### ఘనంగా నిమజ్జన కార్యక్రమాలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని వాడవాడల గణనాథులు కొలువు తీరి ఐదు రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకొని ఆదివారం గంగమ్మ ఒడికి చేరుతున్న గణనాథులు మేల వాయిద్యాల మధ్య బాణసంచారల మధ్య భక్తుల ఆనందోత్సవాల మధ్య నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా కొన సాగాయి. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పట్టణ పరిధిలో వాడవాడలా ఐదు రోజులపాటు విశేష పూజలు అందుకొని ఆదివారం పులివెందల పట్టణ పరిధిలోని వాడవాడలో వెలసిన గణనాథులు నిమజ్జనా కార్యక్రమాలకు తరలి వెళ్లడం జరుగుతుందని, గణనాథుని చిన్నకోనెట్లో మునిగి పెద్ద కోనేట్లో తేలవయ్య అంటూ జై గణేష్ మహారాజ్ కి అంటూ నినాదాలు చేస్తూ అట్టహాసంగా ఆనందంగా పురవీధుల గుండా గణనాథుని ఊరేగింపు నిర్వహించుకుంటూ తొండూరు మండలం ఇనగలురు చెరువు వద్ద నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించారు.

# దివంగత నేత వైయస్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

### వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం ఉదయం భాకరా పురం లోని ఆడిటోరియం నందు సెప్టెంబర్ రెండవ తేదీ మంగళవారం ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించే కార్యక్రమం మరియు మెగా రక్తదాన శిబిరానికి పులివెందుల నియోజ కవర్గంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వైకాపా పార్టీలో పదవులు పొందిన వారు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయనకు ఇచ్చారు. రక్తదానం చేయడం వలన మరొకరి ప్రాణం కాపాడిన వారం అవుతామన్నారు.

# ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

### మలకత్వ వద్ద నిమజ్జన కార్యక్రమం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలో వినాయక చవితి పండుగ సందర్భంగా మూడవరోజు మరియు ఐదవ రోజు (ఆదివారం) దాదాపుగా వంద విగ్రహాలు పైగా నిమజ్జనం చేయడం జరిగింది. పోరుమామిళ్ల పట్టణములో అమ్మవారి శాల వీధి, తంబాబావి వీధి, రంపాడు రోడ్డు, శ్రీరామ్ నగర్, రెడ్డి నగర్, బలిజ కోట, మరియు మెయిన్ రోడ్డు తదితర వీధులలో వినాయక చవితి విగ్రహాలను ఏర్పాటు చేశారు. మండపాలను చక్కగా అలంకరించారు. వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసిన ప్రతిచోట పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మహిళలు యువత పిల్లలు డీజే డప్పుల మధ్య నృత్యాలతో వినాయకుడి విగ్రహాలను భారీ ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించడం జరిగింది. పట్టణంలోని వినాయకుడి విగ్రహాలను మలకత్వ వద్ద నిమజ్జనం చేశారు. సర్పంచ్ యనమల సుధాకర్, సిఐ శ్రీనివాసులు, ఎస్సై కొండారెడ్డి, ఫైర్, రెవిన్యూ, ఎలక్ట్రిసిటీ మరియు పంచాయతీ వారి ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమం సాఫీగా జరిగింది. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ మరియు ఎస్సైలు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# స్మార్ట్ కిచెన్ ప్రారంభోత్సవానికి

### ఏర్పాట్లు పూర్తి చేయండి - జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** చింత కొమ్మ దిన్నె మండలంలో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. ఆదివారం చింతకొమ్మదిన్నె మండల కేంద్రం లోని జెడ్పి హైస్కూల్ ఆవరణలో అధునాతన వసతులతో నిర్మించిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ ను జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటన లో భాగంగా నూతన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ ను రాష్ట్ర మంత్రిచే ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం సన్నాహక ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటికే సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ ద్వారా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం సరఫరా చేస్తున్నామని ఇందులో భాగంగా.. సికే దిన్నె మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు భోజనాన్ని వండి సరఫరా చేసేందుకు సికే దిన్నె జెడ్పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆటోమేషన్ సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్మాణం జరిగిందని ఈ భవనం రాష్ట్ర మంత్రి ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సమగ్ర శిక్ష ఏపిసి, డిఇఓ లను ఆదేశించారు. మంత్రి పాల్గొనే సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్



ప్రారంభోత్సవానికి అవసరమైన సదుపాయాలతో పాటు భద్రతా ఏర్పాట్లు కూడా పకడ్బందీ గా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట.. కడప ఆర్డీవో జాన్ ఇర్విన్,కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, ఎస్ఎస్ఎ, సంబందిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు, విద్యాశాఖ, రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.